
06ATP27_06ATP27.qxd 03-03-2026 PM 10:28 Page 1



## టాటా యేస్ వాహనం ట్రాలీ డోర్ తెరుచుకొని ప్రమాదం

**- ఒక్కసారిగా రోడ్డుపైపడి నలుగురు కూలీలకు గాయాలు**



ప్రమాదంలో గాయపడిన మహిళలు

**ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నింబగల్లు గ్రామంవద్ద మంగళవారం ఉదయం కూలీలతో వెళుతున్న టాటా యేస్ వాహనం ట్రాలీ డోర్ కొక్కెం ఊడిపోయి తెరుచుకోవడంతో డోరుకు ఆనుకొని కూర్చొని ప్రయాణిస్తున్న నలుగురు కూలీలు ఒక్కసారిగా రోడ్డుపై పడటంతో గాయాలపాలయ్యారు. కణేకల్లు మండలం హనుమాపురం గ్రామానికి చెందిన కూలీలు నింబగల్లు గ్రామంలో మిరప పంట కోతలకుగాను దాదాపు 20 మంది టాటా యేస్ వాహనంలో వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో కూలీలు గంగమ్మ, లలితమ్మ, హుసేన్‌బీ, నాగమ్మ గాయపడగా ప్రమాదానికి గురైన అదే వాహనంలోని తోటి కూలీలు వారిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కాగా ప్రమాదంలో లలితమ్మకు తీవ్ర గాయాలు కాగా వైద్యుల సూచనల మేరకు మెరుగైన చికిత్సకై జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుపై బిసివి అధ్యక్షులు శివరామకృష్ణతో చర్చించిన కమిటీ

**పెనుకొండ మార్చి3 ప్రభాతవార్త :**



హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

బహుజన చైతన్య వేదిక అధ్యక్షులు హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణను పెనుకొండ మండల పరిధిలోని గుంటూరులోని తన నివాసంలో మంగళవారం మడకశిర మండలం వై బి హళ్లి దళిత సంఘం నాయకులు కలిసి వైబిహళ్లి గ్రామంలో సామాజిక ఉద్యమ నేత, రాజ్యాంగ నిర్మాత, భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు సహాయ సహకారాల అందించాలని కోరారు. విగ్రహం ఏర్పాటుపై హైకోర్టు న్యాయవాది శివరామకృష్ణతో వైబి హళ్లికి చెందిన ఎం ఈ ఎఫ్ మండల అధ్యక్షులు టీచర్ రంగనాథ్, టిడిపి నాయకులు వైబిహళ్లి రాజేష్ సలహాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించిన అనేక విషయాలు దళితుల సంక్షేమము, విద్య, ఉద్యోగ విషయాల పైన చర్చించారు. వైబిహళ్లిలో ఏర్పాటు చేయబోయే మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు విషయంలో అన్ని రకాలుగా బహుజన చైతన్య వేదిక సహాయ సహకారాలు అందిస్తుందని శివరామకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శివరామకృష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు విషయంలో నన్ను కలవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విగ్రహం ఏర్పాటు కమిటీ నాయకులు మాట్లాడుతూ బహుజన చైతన్య వేదిక చేస్తున్న అనేక కార్యక్రమాల వల్ల ప్రజల సమస్యలు పరిష్కారం కావడంతో పాటు చైతన్యవంతులవుతున్నారని వారు శివరామకృష్ణను ప్రశంసించారు. అనంతరం శివరామకృష్ణను విగ్రహం ఏర్పాటు కమిటీ నాయకులు శాలువాతో సన్మానించారు.

## మర్యాదపూర్వకంగా రాష్ట్ర నాయకులను కలిసిన జనసేన నాయకులు

**సోమందేపల్లి మార్చి 3 ప్రభాతవార్త**



రాష్ట్ర నాయకులను కలిసిన జనసేన నాయకులు

రాష్ట్రంలో పార్టీ బలోపితమే ఒక్క లక్ష్యంగా జనసేన పార్టీ ఉద్యమ సభ్యత్వల పైన హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్ షేక్ రియాజ్ ని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి ని సోమందేపల్లి జనసేన నాయకులు మర్యాద పూర్వకముగా కలిసి పుష్పగుచ్చం అందజేసే అభినందనలు తెలియజేశారు పార్టీ బలోపేతం సభ్యత్వ నమోదు తదితర విషయాలపై కులం కుశంగా వారితో చర్చించిన జనసేన పార్టీ రిలీశి నాయకులు రంగేపల్లి నాగరాజు, వరలక్ష్మి , మంజు తదితరులు ఉన్నారు.

## విద్యుత్ ఘాతంతో కిరాణా అంగడి దగ్ధం

**పుట్టపర్తి రూరల్ మార్చి 03 ప్రభాతవార్త :**



దగ్ధమైన కిరాణా సామాగ్రి

పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మచెరువు గ్రామంలో విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వలన కిరాణా దుకాణం మంగళవారం పూర్తిగా దగ్ధమైంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన అరుణ కిరాణా దుకాణం నడుపుతూ జీవనం సాగిస్తోంది. మంగళవారం మధ్యాహ్న సమయంలో తన పిల్లలతో దుకాణంలో వున్న సమయంలో విద్యుత్ మీటర్ వద్ద షార్ట్ షర్క్యూట్ అయ్యి దుకాణమంతా మంటలు వ్యాపించాయన్నారు. దుకాణంలో నాలుగు లక్షల విలువ చేసే కిరాణా సామాగ్రి, చీరలు మంటల్లో పూర్తిగా కాలిపోయాయన్నారు. ఈ ప్రమాదం నుండి చిన్న పిల్లలు తృటిలో తప్పించుకోవడంతో ఎలాంటి ప్రాణ నష్టం జరుగలేదని మా కుటుంబంలో కట్టుబట్టలతో మిగిలామని బాధితులు వాపోయారు. దీనివల్లనే కుటుంబ పోషణ సాగించే వారమని ఈ అగ్ని ప్రమాదం వలన తమ కుటుంబం బజారున పడిందని ఆమె ఆవేద వ్యక్తం చేశారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని దుకాణ యజమాని అరుణ కోరారు.

## గుండెపోటుతో కూలి మృతి

**గుత్తి, మార్చి 3 ప్రభాతవార్త**



వ్యక్తి మృతి చెందిన దృశ్యం

గుత్తి రైల్వేస్టేషన్‌లో మంగళవారం కూలి పనికి వచ్చిన రాముడు (48) అనే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. గుంతకల్లు మండలం ఓబులాపురం గ్రామానికి చెందిన ఇతడు రైలు వ్యాగన్లలో కంకర నింపే నిమిత్తం పని కోసం వచ్చాడు.. మధ్యాహ్న సమయంలో ఉన్న పళంగా కుప్పకూలిపోయాడు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతడు గుండెపోటుతో మరణించాడని వైద్యుల నిర్ధారించారు. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు పనిచేయాలి..

**- శ్రీరామిరెడ్డి తాగునీటి వర్కర్లు 330 గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రారంభించండి.- మాజీ ఎమ్మెల్సీ గుండుమల**



శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం అధికారులచే సమీక్ష సమావేశంలో చర్చిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.

**మడకశిర టౌన్ మార్చి 3 ప్రభాతవార్త**

నియోజకవర్గంలో 330 గ్రామాలలో తాగునీటి సమస్య లేకుండా అధికారులు, వర్కర్లు, సూపర్వైజర్లు పనిచేయాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి వారికి సూచించారు. మంగళవారం పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మడకశిర నియోజకవర్గ వ్యాప్తంగా శ్రీరామిరెడ్డి తాగునీటి పథకంలో పనిచేస్తున్న కాంట్రాక్టర్లు, సూపర్వైజర్లు, వర్కర్లు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులచే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుండమాల తిప్పేస్వామి మాట్లాడుతూ: నియోజకవర్గంలో ఉన్న అన్ని గ్రామాలలో వేసవి లో తాగునీటి సమస్య రాకుండా ప్రతి ఒక్కరు సమన్వయం చేసుకొని, పనిచేయాలని తెలిపారు. నియోజకవర్గంలో శ్రీరామ్ రెడ్డి పథకం ద్వారా 330 గ్రామాలకు తాగునీరు అందివ్వడం జరుగుతుందని శ్రీరామ్ రెడ్డి ఉద్యోగస్తులు అర్ధాంతరంగా నిలిపివేసిన అన్ని గ్రామాలకు రేపటి నుంచి తాగునీటిని ప్రజలకు సరఫరా చేసి త్రాగునీరు అందించాలన్నారు. మీ సమస్యలు మా దృష్టికి తీసుకొని వస్తే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అని అన్నారు. మీరు మండలాలలో మండల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షుల ను శ్రీరామ్ రెడ్డి మండల సూపర్వైజర్లు సమన్వయం చేసుకొని ఏ గ్రామంలో అయితే తాగునీటి సమస్య ఎక్కువగా ఉంటుందో అక్కడ యుద్ధ ప్రాతిపదికన తాగునీటి సమస్య పరిష్కరించాలని సూచించారు. మీరు పని చేస్తున్న శ్రీరామిరెడ్డి తాగునీటి సంస్థ మీకు అన్నం పెట్టిన పథకాన్ని విస్మరించకండి, మానవత్వంతో పనిచేసి ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారికి తెలిపారు. శ్రీరామి రెడ్డి తాగు నీటి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులు, వర్కర్లు, సూపర్వైజర్లు ఏవైనా సమస్యలు వస్తే ఉన్నతాధికారులతో చర్చించి కాంట్రాక్టర్లతో మాట్లాడి పరిష్కరించే విధంగా చూడాలని వారికి సూచించారు. గ్రామాలలో కొంతమంది తాగునీటి సమస్య తీసుకొస్తున్నారని ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే విధంగా వ్యవహరిస్తున్నారని అలాంటి వాళ్లకు అవకాశం లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాలలో తాగునీరు సరఫరా చేసే విధంగా పనిచేయాలన్నారు, కాంట్రాక్టర్ల నుంచి ప్రతినెల జీతం వచ్చే విధంగా ఆర్డబ్ల్యూఎస్ అధికారులచే సంప్రదింపులు జరిపి వేరే నియోజకవర్గంలో ఏ విధంగా మికు జీతం ఇస్తున్నారో ఆ విధంగా జీతాలు ఇప్పించే విధంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి. రాష్ట్ర కుంచిటిగ ఒక్కలిగ కార్పొరేషన్ ఛైర్మన్ లక్ష్మీనారాయణ. పట్టణ, మండల కన్వీనర్లు. నాగరాజు. ఈరన్న. దాసిరెడ్డి. నాగరాజు. తిప్పేస్వామి.. మార్కెట్ యాడ్ ఛైర్మన్ గురుమూర్తి. సింగల్ విండో అధ్యక్షులు. జిల్లా అధికార ప్రతినిధి నాగేంద్ర. క్లస్టర్ ఇంచార్జ్ రవి. ఆర్డబ్ల్యూస్, డి ఈ. మనునాయక్. శ్రీరామ్ రెడ్డి తాగునీటి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా కరిబసవేశ్వర స్వామి పళారపూజ, శ్రీదేవి పూజ వేడుకలు



హోమం నిర్వహిస్తున్న దృశ్యం

**అమరాపురం మార్చి 3 ప్రభాతవార్త**

మండల కేంద్రమైన అమరాపురం గ్రామంలో వెలసిన కరిబసవేశ్వరస్వామి దేవాలయం నందు అంగరంగ వైభవంగా కరిబసవేశ్వర స్వామివారి పళార పూజ మరియు శ్రీదేవి మహత్యం అనే కథ శ్రవణం వైభవంగా దేవాలయ నిర్వాహకులు ఎం.డి. నాగేంద్రప్ప ,ఇంద్రమ్మ, పావగడ తాలూకా కొమార్ల పల్లి హరీష్ ,రాంప్రసాద్ తదితరుల సమక్షంలో మంగళవారం పౌర్ణమి సందర్బంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కరివసవేశ్వర స్వామి దేవాలయం నందు స్వామివారి మూల విగ్రహానికి తెల్లవారుజామునే ఆలయ అర్చకులు అభిషేకం, రుద్రాభిషేకం, పంచామృత అభిషేకం నిర్వహించడం జరిగింది. అర్చకులు పావగడ కొమార్లపల్లి హరీష్ విశేష పూలతో అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నవగ్రహ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అదేవిధంగా పురోహితులు దేవాలయ ప్రాంగణంలో హోమాధి కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం శ్రీదేవి అమ్మవారి పురాణ శ్రవణం , భజన కార్యక్రమాన్ని దేవి ఉపాసకులు వీరాపురం తిప్పే స్వామి, బాలేపల్లి మంజునాథ్, సత్యనారాయణ స్వాములు నిర్వహించారు. భక్తులుస్వామి వారికి విశేషపూజలను నిర్వహించారు. అదేవిధంగా కరిబసవేశ్వర స్వామికి ప్రీతిపాత్రమైన పళారపూజను దేవాలయ అర్చకులు ఇంద్రమ్మ, ఎండి నాగేంద్రప్ప, తనయుడు రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించారు. భక్తులు మొక్కుబడిగా స్వామివారికి పళారాన్ని ఇవ్వడం ద్వారా విశేష పూజల అనంతరం విచ్చేసిన భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమం నందు ఆంధ్ర తో పాటు కర్ణాటక ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని దేవాలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో నిర్వహించారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టుపై సిఐటియు నిరసన

**పుట్టపర్తి టౌన్, మార్చి 3, ప్రభాతవార్త**



నిరసన వ్యక్తం చేస్తున్న సిఐటియు నాయకులు

శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి గణేష్ సర్కిల్ లో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీల అక్రమ అరెస్టు నిరసిస్తూ ఆ సంఘం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర సీఐటీయు ఉపాధ్యక్షులు ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీల అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు, గత వైయస్సార్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు అంగన్వాడి కార్యకర్తలు 42 రోజులు పాటు ధర్నా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తే దానికి మద్దతు తెలపడానికి వారి శిబిరాలలోకి వచ్చిన ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ మేము అధికారంలోకి రాగానే అంగన్వాడి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపి అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తి అయిన వారి సమస్యల పట్ల వాయిదాలు వేస్తున్నారని, విజయవాడలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న వారిని అరెస్టు చేయడం న్యాయమా అని ప్రశ్నించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేస్తూ వారికి మద్దతు ప్రకటిస్తున్నామని తెలిపారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు జీతాలు పెంచాలని, లేని పక్షంలో కూటమి ప్రభుత్వానికి తగినగుణపాఠం చెబుతామన్నారు. ఈ కార్యక్రమలో సీఐటీయు నాయకులు, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోలాహలంగా... లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మరథోత్సవం

**కర్ణాటక నుంచి పోటెత్తిన భక్తులు**

**రొళ్ల మార్చి3 (ప్రభాతవార్త)**



మండల కేంద్రంలో ఇటీవల శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా మంగళవారం బ్రహ్మ రథోత్సవం భక్తుల జయజయ ధ్వానాల మధ్య వైభవంగా జరిగింది. వేద పండితుల మంత్రోచ్ఛారణలు, భజనలు, మధ్య కోలాహలంగా ఊరేగింపు సాగింది. స్వామివారికి ఉదయం నుంచి సుప్రభాత సేవలతో మొదలై వివిధ



రథోత్సవం నిర్వహించిన దృశ్యం

పూజలు అందుకున్నారు. తొలుతూ.. ఉత్సవమూర్తులు శ్రీ లక్ష్మీ నరసింహస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లను స్వర్ణ దివ్య ఆభరణాల తొడిగి ప్రత్యేక పుష్పాలంకరణగా అలంకరించారు. అనంతరం రథోత్సవాన్ని వివిధ రకాల పుష్పాలు, మామిడి, అరటి తోరణాలలు గజమాలలు పుష్పాలతో స్వామివారి దివ్య రథాన్ని శోభాయమానంగా అలంకరించి, తొలి పూజలతో రథోత్సవాన్ని అరంభించారు. పట్టువస్త్రాలు, బంగారు, వెండి, ముత్యాల అభరణాలతో కల్యాణ దంపతులైన శ్రీలక్ష్మీ, నారసింహ స్వామిలను దివ్య మనోహరంగా అలంకరించిన రథోత్సవం పై కూర్చోబెట్టారు. తొలుతూ.. వేదమంత్రాలు, వాయిద్యాలతో ఆలయ ప్రధాన అర్చకులు పర్యవేక్షణలో స్వామి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉత్సవానికి వచ్చిన ప్రముఖులు స్వామి రథం వద్ద టెంకాయలు కొట్టిన తరువాత అర్చకులు, భక్తులు కలిసి రథాన్ని ముందుకు లాగారు. రథంపై స్వామివారు అమ్మవారు విహరించగా భక్తులు రథోత్సవం పై అరటి పండ్లు బొరుగులు చెల్లి పెద్ద ఎత్తున గోవింద నామస్మరణలతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. రథోత్సవంకు కర్ణాటక నుంచి భక్తులు పోటెత్తారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.

## భక్తుల కోలాహలం మధ్య కాటమయ్య క్షేత్రానికి చేరుకున్న ప్రభ

**బత్తలపల్లి, మార్చి 3 ప్రభాతవార్త**



పెళ్లికొడుకుగా ఊరేగింపు నిర్వహిస్తున్న కాటమయ్యస్వామి ప్రభ

కాటి కోటేశ్వరక్షేత్రంలో ఐదు రోజులు పాటు నిర్వహించే బ్రహ్మోత్సవాలలో భాగంగా కాటమయ్య స్వామి ప్రభను అందంగా అలంకరించి ఖారీ ఊరేగింపుతో మంగళవారం రాత్రి 12 గంటలకు క్షేత్రానికి తరలించారు.



కాటిరోటేశ్వరక్షేత్రానికి తరలివెలుతున్న కాటమయ్యస్వామి ప్రభ

మండలం లోని సంజీవపురం గ్రామ సమీపంలోని కాటి కోటేశ్వరక్షేత్రంలో కాటమయ్యస్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. చంద్ర గ్రహణం కారణంగా ప్రభను ఆలంకరించేందుకు రాత్రి 7 గంటల వరకు సిద్ధం కాలేదు. తద్వారా ఆలస్యంగా ప్రభను అలంకరించారు. స్వామి మూలస్థానమైన ఈదుల ముష్ఠూరు గ్రామంలోని నిమ్మచెట్ల బావి దగ్గర గంగపూజ నిర్వహించారు. అనంతరం గ్రామం నుంచి కాటమయ్య స్వామి ఉత్సవవిగ్రహాన్ని అందంగా వివిధపూలతో అలంకరించారు. కాటమయ్యస్వామిని పెళ్లికొడుకుతరహాలో అలంకరించి గ్రామంలోకి తీసుకువచ్చారు. అనంతరం గుర్రం, ఏనుగు, ఎద్దు వాహనంపై స్వామిని అలంకరించి గ్రామస్థులు పల్లకిలో క్షేత్రానికి తీసుకువచ్చారు. భక్తులు కాటమయ్య స్వామి గోవింద గోవింద అంటూ నినాదాలు చేసుకుంటూ స్వామి వెంట క్షేత్రానికి చేరుకున్నారు. దీంతో కాటమయ్య స్వామి నామంతో క్షేత్రం మారుమోగింది. భక్తులు నారికేళాలను సమర్పించుకున్నారు. గురవయ్యల విన్యాసాలు పలువురిన ఆకట్టుకున్నాయి. అంతకు ముందు ముష్టూరు గ్రామంలో సాయంత్రం నరసింహారెడ్డి, ఓబిరెడ్డి పాటిల్ ఓబిరెడ్డి. ఆనందరెడ్డి, మల్లి కార్జునరెడ్డి, గంగాధర్ రెడ్డి, రవీంద్రారెడ్డి, నాగిరెడ్డి. చిట్టిబాల మనోహరెడ్డి నారాయణ రెడ్డి, కరణం సూర్యప్రకాష్ రావుతోపాటు పలువురు గ్రారు పెద్దలు ఆలయ ధర్మకర్త ముస్టూరు సుధాకరరెడ్డి ఇంటి వద్దకు చేరుకుని సమావేశమయ్యారు. వారి ఆధ్వర్యంలో స్వామి ప్రభను గ్రామోత్సవ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. స్వామి. ఖివెంట ఆలయదర్మకర్తలు సుదాకరరెడ్డి మాజీ సర్పంచు చెడిపోతుల గోపాల్ ఎం. నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ సూర్యప్రకాష్ తో పాటు పలువురు గ్రామపెద్దలు ఉన్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా దర్మవరం రూరల్ సీఐ ప్రభాకర్ ఆధ్వర్యంలో ఎస్ఐ సోమశేఖర్ తను సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు.

## అంగన్వాడి నాయకులు అరెస్ట్ అక్రమం

**సోమందేపల్లి మార్చి 3 ప్రభాతవార్త**



పోలీస్ స్టేషన్లో ఎస్సైకు వినతి పత్రాన్ని సమర్పిస్తున్న అంగన్వాడి మహిళలు

విజయవాడలో అంగన్వాడీ కార్మికులు న్యాయమైన డిమాండ్ల సాధనలో భాగంగా శిబిరాలలో శాంతియుతంగా నిరసన చేపట్టిన అంగన్వాడి యూనియన్ నాయకులు కార్యకర్తలు సిఐటియు నాయకులు కార్యకర్తలను కూటమి ప్రభుత్వం తెల్లవారజామున అక్రమంగా అరెస్టు చేయడం అక్రమమని సిఐటియు, అంగన్వాడి మహిళలు పేర్కొన్నారు అరెస్టును నిరసిస్తూ సోమందేపల్లి ప్రాజెక్టు పరిధిలోని పరిగి, సోమందేపల్లి, గోరంట్ల మండలాలకు చెందిన అంగన్వాడి కార్మికులు సిఐటియు నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్లో నినాదాలతో నిరసన చేపట్టారు . డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రమేష్ బాబుకు అందజేశారు. ఈ సందర్భంగా అంగన్వాడి మహిళలు సిఐటియు నాయకులు పాల్గొన్నారు.

## బిజెపి యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా పెనుకొండ హరీష్ నియామకం

**బిజెపి నేతలకు కృతజ్ఞతలు తెలిపిన హరీష్**

**పెనుకొండ మార్చి3 ప్రభాతవార్త**



మంత్రి సత్యకుమార్త యాదవ్‌తో హరీష్

శ్రీసత్యసాయి జిల్లా బిజెపి ఉపాధ్యక్షులుగా పెనుకొండకు చెందిన హరీష్ ను బిజెపి అధినేతలు నియమించినట్లు హరీష్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈప్రకటన ద్వారా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో అతిపెద్ద రాజకీయ పార్టీగా గుర్తింపు పొందిన భారతీయ జనతా పార్టీకి లో కీలక విభాగం అయిన యువ మోర్చా శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షునిగా జిల్లా కమిటీలో గౌరవప్రదమైన స్థానం కీలక బాధ్యతలు అప్పగించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. బిజెపి యువతకు ప్రాధాన్యతనిచ్చే పార్టీ అని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి ఈ కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి, ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ కి, శ్రీసత్య సాయి జిల్లా అధ్యక్షులు జిఎం. శేఖర్ కి, భారతీయ యువ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఎస్. సునీల్ రెడ్డికి, పూర్వ రాష్ట్ర అధ్యక్షులు మిట్ట వంశీ కి, యువ మోర్చా జిల్లా అధ్యక్షులు కుళ్లాయప్పకి, కేంద్ర, రాష్ట్ర, జిల్లా, మండల, పార్టీ నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను కేవలం పదవిగా కాకుండా సేవా అవకాశంగా భావిస్తున్నానని, పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ పథకాలు ,అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో యువ మోర్చా కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహిస్తూ ప్రతి మండలంలో యువతను సంఘటితం చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు, రాష్ట్రం లో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు, లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా చూస్తానని తెలిపారు. తనపై ఉంచిన నిలబెట్టుకుంటూ, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని, పెనుకొండ నియోజకవర్గం సహా జిల్లాలో భారతీయ జనతా పార్టీని మరింత శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు అందరితో కలిసి సమష్టిగా కృషి చేస్తానని హరీష్ స్పష్టం చేశారు.

## పుట్టపర్తి మున్సిపాలిటీలో తాగునీటి తీవ్ర ఎద్దడి

**- నాలుగు నెలలుగా చెడిపోయిన బోరు, అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆగ్రహం**



ప్రశాంతి గ్రామంలో మరమ్మతులకు నోచుకోని బోరు

**శ్రీ సత్య సాయి జిల్లా వైద్యము మార్చి 3 ప్రభాతవార్త:**

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ప్రశాంతి గ్రామం సమీపంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రాంతం, కలెక్టరేట్ మరియు ఎస్పీ కార్యాలయాలకు అతి సమీపంలో ఉన్న 19వ వార్డులో తీవ్రమైన తాగునీటి సమస్య నెలకొన్నట్లు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు ప్రాథమిక అవసరమైన తాగునీరు అందక నాలుగు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నప్పటికీ సంబంధిత అధికారులు ఇప్పటివరకు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోకపోవడం పట్ల వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. స్థానికుల వివరాల ప్రకారం, వార్డులోని ప్రధాన తాగునీటి బోరు నాలుగు నెలల క్రితమే చెడిపోయినప్పటికీ ఇప్పటివరకు మరమ్మత్తులు చేపట్టకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. జిల్లా కేంద్రానికి అతి సమీపంలో, కీలక ప్రభుత్వ కార్యాలయాల మధ్యలో ఉన్న ప్రాంతానికే ఈ పరిస్థితి ఉంటే, జిల్లా వ్యాప్తంగా మారుమూల ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు ఎలా ఉంటాయో అర్థం చేసుకోవచ్చని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. రోజువారీ అవసరాల కోసం మహిళలు, వృద్ధులు దూర ప్రాంతాలకు వెళ్లి నీరు తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొనడంతో ప్రజల జీవనం కష్టసాధ్యంగా మారిందని వారు వాపోయారు. తాగునీరు లేక ప్రజలే కాకుండా మూగజీవులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, వేసవి ప్రారంభంలోనే పరిస్థితి ఇలా ఉంటే రాబోయే రోజుల్లో సమస్య మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల ప్రాథమిక అవసరాలను తీర్చాల్సిన మున్సిపాలిటీ అధికారులు సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే స్పందించి, చెడిపోయిన తాగునీటి బోరును తక్షణమే మరమ్మత్తు చేసి వినియోగంలోకి తీసుకురావాలని స్థానికులు డిమాండ్ చేశారు. ఇకనైనా అధికారులు స్పందించి ప్రజల దాహార్తిని తీర్చేలా చర్యలు తీసుకోవాలని, లేకపోతే ప్రజా ఆందోళనలు చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ధర్మవరంలో ఘనంగా హోలీవేడుకలు

**ధర్మవరంటౌన్ , మార్చి 3 ప్రభాతవార్త**



శారదానగర్‌లో హోలీవేడుకలు జరుపుకుంటున్న సుగాలీలు

ధర్మవరం పట్టణంలోని మంగళవారం హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రధానంగా శారదానగర్ లో ఈ వేడుకలను రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒకరికొకరు హోలీశుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు వాటర్ బాటళ్లలో రంగులు కలుపుకుని చల్లుకుంటూ కేరింతలు కొట్టారు.

## అంగన్వాడీల అక్రమ అరెస్టులకు నిరసనగా ర్యాలీ...!

**ధర్మవరం, మార్చి3, ప్రభాతవార్త**



నిరసన ర్యాలీ చేస్తున్న అంగన్వాడీలు, సీఐటీయూ నాయకులు

అమరావతిలో తమ సమస్యల పరిష్కారం కోసం దీక్షలు చేపట్టిన అంగన్వాడీలను అక్రమంగా అరెస్టులు చేసి స్టేషన్లో ఉంచడాన్ని ఖండిస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడీలు నిరసన ర్యాలీ చేపట్టారు. సీఐటీయూ కార్యాలయం నుంచి కళాజ్యోతి సర్కిల్ మీదుగా కాలేజ్ సర్కిల్కు చేరుకుని అక్కడ మానవహారంగా ఏర్పడి నిరసన చేశారు. ఈ సం దర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ఖాన్: సీఐటీయూ సీనియర్ నాయకులు ఎధాచ్ఛాషా, రైతుసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి జం గాలపల్లి పెద్దన్నలు మాట్లాడుతూ.. అంగన్వాడీల జీతాలు పెంచమంటే రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా అరెస్టులుచేయడం దుర్మార్గమన్నారు. అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లలో జీతాలు పెంపు, ఈ విషయంపై ప్రభుత్వం స్పష్టమైనప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. గత 9 ఏళ్ల నుండి ఎలాంటి జీతాలు పెంచకుండా వెట్టిచాకిరి చేస్తున్న అంగన్వాడీలకు తక్షణమే జీతాలు పెంచాలని లేనిపక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు చేసిన అంగన్వాడీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ ర్యాలీలో సీఐటీయూ నాయకులు జేవీరమణ; ఎస్ఎపి జిల్లాకార్యదర్శి నాగార్జున, మున్సిపల్ కార్మికసం ఘంఖి నాయకులు బాబు, లక్ష్మీఓబులేశు, చెన్నకేశవులు పాల్గొన్నారు.

# రక్తదానం చేస్తూ ప్రాణాలు నిలుపుతున్న డ్రైవర్ కృష్ణ స్ఫూర్తిప్రధాత

**- సన్మాన కార్యక్రమంలో కొనియాడిన సీపీఐ పార్టీ నాయకులు**

ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త



రక్తదాత, ఏఐటీయూసీ నాయకుడు డ్రైవర్ కృష్ణను సన్మానిస్తున్న సీపీఐ నాయకులు

ఓ పాజిటివ్ రక్తం ఎప్పుడు ఎవరికి అవసరమైన వెంటనే స్పందించి రక్తదానం చేస్తూ ఎందరో ప్రాణాలు నిలుపుతున్న ఏఐటీయుసీ నాయకుడు డ్రైవర్ కృష్ణ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారని సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బి.కేశవరెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి ఎం.బి.చెన్నరాయుడు అన్నారు. 40 సార్లు రక్తదానం చేసిన పట్టణానికి చెందిన డ్రైవర్ కృష్ణను మంగళవారం స్థానిక ఐదుకల్లు సదాశివన్ భవనంలో సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో షాలువాకప్పి పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రక్తదానంను వెలకట్టలేమని అది ప్రాణధానంతో సమానమన్నారు. ప్రతి ఒక్కరూ కృష్ణను స్ఫూర్తిగా తీసుకొని అవసరమైన సమయాల్లో రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. రక్తదాత కృష్ణ మాట్లాడుతూ ఆరోగ్యవంతుడైన వ్యక్తి ఏడాదికి ఒకసారైనా రక్తదానం చేయాలని రక్తదానం చేయడంవల్ల అరోగ్యం చెడిపోతుందనేది అపోహ మాత్రమేనన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి నాగేంద్ర, రైతు సంఘం నాయకులు బసవరాజు, ప్రసాద్, పార్టీ మండల కార్యదర్శి గన్నె మోహన్, మహిళా సమాఖ్య కార్యదర్శి నూర్జహాన్, నాయకులు గెన్నె మల్లేసి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలిసెట్-2026కు ఈనెల 3 నుండి ఏప్రిల్ 4వరకు దరఖాస్తుల స్వీకరణ

**- ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రీఫ్ అలీ**

ఉరవకొండ, మార్చి 3 ప్రభాతవార్త




విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కె.అశ్రీఫ్ అలీ

రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్య, శిక్షణ మండలి ద్వారా పాలిటెక్నిక్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించడానికి నిర్వహించే పాలిసెట్-2026 షెడ్యూల్‌ను విడుదల చేసిందని అర్హత కల్గిన అభ్యర్థులు ఈనెల 3వ తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని మండల పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలోగల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ కె.అశ్రీఫ్ అలీ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. పాలిసెట్-2026 పరీక్ష ఏప్రిల్ 25న జరుగుతుందన్నారు. 10వ తరగతి లేదా తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్ ప్రవేశ పరీక్షకై దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలనుకునే అభ్యర్థుల కోసం ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ సెంటర్లో ఇతర వివరాలు తెలుసుకోవచ్చన్నారు. అభ్యర్థులు హెల్ప్‌లైన్ సెంటర్‌తోపాటు ఆన్‌లైన్, మీసేవ కేంద్రాలు, ఇంటర్నెట్ కేంద్రాల్లో దరఖాస్తులు నింపి ఓసీ విద్యార్థులు 400 రూపాయలు, బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు 100 రూపాయలు రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని ప్రిన్సిపాల్ కె.అశ్రీఫ్ అలీ వివరించారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాలి

**అర్బన్ టిడిపి కన్వీనర్స్ శ్రీరాములు**

పెనుకొండ మార్చి 3 ప్రభాతవార్త



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి వ్యక్తిగత సహాయకులు

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేందుకు మెప్మా ఆర్పిలు, వెలుగు యానిమేటర్స్ కృషి చేయాలని పెనుకొండ అర్బన్ టిడిపి కన్వీనర్ శ్రీరాములు తెలిపారు. మంగళవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆర్పి లకు, యానిమేటర్లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సబ్సిడీ రుణాలతో ఏర్పాటు చేసే స్వయం ఉపాధి కార్యక్రమాలపై బిజెపి సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆదేశాలతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ టీడీపీ కన్వీనర్ సిరాములు తో పాటు పలువురు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకత్వంలో, బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ సూచనలు మేరకు మహిళా సాధికారత దిశగా మహిళలకు ఆర్థిక అభివృద్ధి కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సబ్సిడీ రుణాలు, ఎమ్ఎస్ఎమ్ఈ చిన్న తరహా పరిశ్రమల స్థాపనపై ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘాల లీడర్లు, యానిమేటర్లు, ఆర్పీలు, వెలుగు అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ పథకాలపై సమగ్ర అవగాహన పొందడం ఎంతో అవసరమని తెలిపారు. మహిళా అభివృద్ధిపై ముఖ్యంగా మహిళలకు సబ్సిడీ రుణాలు, తక్కువ వడ్డీ రేటుతో ఆర్థిక సహాయం, ఎమ్ఎస్ఎమ్ఈ యూనిట్ల స్థాపన ద్వారా స్వయం ఉపాధి అవకాశాల విస్తరణ, డ్వాక్రా మహిళా సంఘాల బలోపేతం, గ్రామీణ మహిళలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు, మహిళల ఆదాయం పెంపు ద్వారా కుటుంబ ఆర్థిక స్థిరత్వం, మహిళా పారిశ్రామిక వేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు, బ్యాంకు లింకేజ్ ద్వారా సులభ రుణ సదుపాయం, మహిళల సామాజిక, ఆర్థిక స్థాయి పెంపు ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించడానికి సమిష్టిగా కృషి చేయాలి అన్నారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబం బలపడుతుంది, సమాజం బలపడుతుంది అనే లక్ష్యంతో ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. కార్యక్రమంలో మంత్రి వ్యక్తిగత సహాయకులు సుమన జయంతి, వెలుగు ఏసి పద్మావతి, పెనుకొండ అర్బన్ తెదేపా కన్వీనర్ శ్రీరాములు, డ్వాక్రా రామాంజనేయులు, పట్టణమహిళా అధ్యక్షురాలు రమణమ్మ, మాజీ సర్పంచ్‌లు మమతా ఈశ్వర ప్రసాద్, చంద్రకాంతమ్మ, తెదేపా మహిళా నాయకురాలు అనసూయమ్మ, సుజాతమ్మ, శ్రీదేవి, పవిత్ర, ఆశా, లక్ష్మీదేవమ్మ, బేబీ, వెంకటలక్ష్మి, మహిళా సంఘాల ఆర్పీలు, యానిమేటర్లు మరియు ఇతర మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# చాకచక్యంతో కేసును చేదించిన పోలీసులు

రొళ్ల మార్చి3 (ప్రభాతవార్త)



బాధితులను అదృశ్యంపై ఆరా తీస్తున్న ఎస్ఐ గౌతమి

మండలంలోనీ హెచ్చి వద్రహట్టి గ్రామంలో ఒకే కుటుంబంలో నలుగురు అదృశ్యమైన కేసును స్థానిక పోలీసులు చాకచక్యంతో మంగళవారం ఛేదించారు. ప్రత్యేకంగా రెండు రోజుల నుంచి రెండు బృందం ఏర్పాటు చేసుకొని గాలింపు ముమ్మర దర్యాప్తు చేపట్టారు. విశ్వసనీయ సమాచారం అందడంతో కానిస్టేబుల్ వన్నప్ప కర్ణాటక రాష్ట్రం ఎల్లాపురం ప్రాంతంలో వెళ్లి అదృశ్యమైన సుబ్బమ్మ, లక్ష్మి ఇద్దరు బాలికలు రోహిణి, రచనలను గుర్తించి తీసుకువచ్చినట్లు చెప్పారు. లక్ష్మి చట్టంపై నమ్మకంతో స్వచ్ఛందంగా పోలీస్ సిబ్బందికి సహకరించినట్లు తెలిపారు. అదృశ్యమైన నలుగురిని సంబంధిత కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ గౌతమి వివరించారు.

# ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోండి

**- ప్రముఖ వైద్యులు డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి**

గుంతకల్లు, మార్చి 3 ప్రభాతవార్త



మాట్లాడుతున్న డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి

ఈనెల 8న మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక శ్రీవేద హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు డాక్టర్ జయవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ కిమ్స్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్, శ్రీవేద హాస్పిటల్ సహకారంతో శిబిరాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలకు పాప్ స్మియర్, మామోగ్రామ్, అల్ట్రా సౌండ్ అబ్డమెన్ పరీక్షలు, పురుషులకు పిఎస్ఏ, ఎక్స్ రే, సీబీపీ తదితర పరీక్షలు ఉచితంగా చేయనున్నట్లు తెలిపారు. క్యాన్సర్‌ను ముందుగానే గుర్తించడం వల్ల తగు జాగ్రత్తలు తీసుకోవచ్చన్నారు. పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ఘనంగా తిక్కస్వామి వార్షికోత్సవ ఉరుసు మహోత్సవం



స్వామివారి సన్నిధిలో నారాయణస్వామి

గుంతకల్లు, మార్చి 3 ప్రభాతవార్త

మండల పరిధిలోని కసాపురం గ్రామంలో వెలసిన తిక్కస్వామి 101వ వార్షికోత్సవ ఉరుసు మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఉత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అన్నప్రసాదం సమర్పించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# మద్దనకుంటలో వాటర్ ట్యాంకర్లు ఏర్పాటు



ట్యాంకర్ ఏర్పాటు చేసిన దృశ్యం

అమరాపురం మార్చి 3 ప్రభాతవార్త

మండల పరిధి లోని మద్దనకుంట గ్రామంలో త్రాగునీటి ఎద్దడి నెలకొన్న దృష్ట్యా పత్రికల్లో రావడంతో అధికా రులు స్పందించారు. పెనుకొండ డివిజనల్ డెవలప్మెంట్ అధికారి రామ్ కుమార్, ఎంపీడీవో రామారావు, ఈఓఆర్డి ప్రసాద్, తదితర అధికారులు గ్రామంలో పర్యటించి త్రాగునీటి ఎద్దడిగురించి ప్రజలను అడిగి తెలుసుకు న్నారు. గ్రామంలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రస్తుతం ప్రత్యేక ట్యాంకర్ల ద్వారా ప్రజలకు త్రాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయడానికి స్థానిక గ్రామ కార్యదర్శి ఈరన్న సమక్షంలో ఏర్పాటు చేశారు. సత్వరమే గ్రామంలో నెలకొన్న త్రాగునీటి ఎద్దడి నివారణ కోసం ప్రత్యేక చొరవ తీసుకుంటామని ఎంపీడీవో రామారావు తెలిపారు.

# ప్రభుత్వబడిలో విద్యార్థులను చేర్పిద్దాం ...

**ఊరిబడిని కాపాడుకుందాం**

ధర్మవరంటౌన్ , మార్చి 3 ప్రభాతవార్త

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పిద్దాం....ఊరి బడిని కాపాడుకుందామని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయచంద్రారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయం ఎదుట కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... భవిష్యత్తులో ప్రభుత్వ బడిలో తయారయ్యే బాలబాలికలు సమాజ అవసరాలు తీర్చకలిగిన వనరులుగా మారాలన్నదే విద్య లక్ష్యమన్నారు. ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకోవడం ఉపాధ్యాయులందరి బాధ్యత అన్నారు. 202627 నూతన అకాడమిక్ సంవత్సరం జూన్‌లో ప్రారంభంలో బడిఈడు పిల్లలను మనప్రభుత్వ పాఠశాలలోచేర్పించేలా ఉపాధ్యాయులుగా మనం బాధ్యతలు తీసుకోవాలన్నారు. తల్లిదండ్రులకు ప్రభుత్వ బడిలో ఉన్న సదుపాయాలను చెప్పి వారిలో ప్రభుత్వబడుల పట్ల నమ్మకాన్ని కలిగించే బాధ్యతలను కూడా తీసుకోవాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధానకార్యదర్శి రామకృష్ణనాయక్, జేవీవీ రాష్ట్ర నాయకులు డాక్టర్ ఆదిశేషు, యూటీఎఫ్ జిల్లాకార్యదర్శి అమరా నారాయణరెడ్డి, ధర్మవరం నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య, రామాంజినేయులు, సురేశ్, ప్రదీప్, వెంకటకిశోర్ పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీలో చేరి



వైసిపి నాయకుడికి పసుపు కండువ కప్పి టిడిపిలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

మడకశిర టౌన్ మార్చి 3 ప్రభాతవార్త

మడకశిర పట్టణంలోని బాలాజీ నగర్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం మడకశిర నియోజకవర్గం గుడిబండ మండలం కొంకల్లు గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ పంచాయతీ కన్వీనర్ మహాలింగప్ప వైసిపి పార్టీకి రాజీనామా చేసి టీడీపీ లోకి చేరారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేతుల మీదుగా వైసిపి పార్టీ వీడి టిడిపిలో చేరిన మహాలింగప్పకు మాజీ ఎమ్మెల్సీ టిడిపి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా మహాలింగప్ప మాట్లాడుతూ : మడకశిర నియోజకవర్గంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై టిడిపి పార్టీలోకి చేరనన్నారు. గత ప్రభుత్వంలో వైసిపి ఎమ్మెల్యే కార్యకర్తలకు గాలికి వదిలేశరన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారని ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ : టిడిపి పార్టీలో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్. మండల కన్వీనర్ లు లక్ష్మీ నరసప్ప. దాసిరెడ్డి. తిప్పేస్వామి. ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

# అమ్మో.. జాతరలో దొంగలు పడ్డారు జాగ్రత్త



పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుల దృశ్యం

రొళ్ల, మార్చి 03 ప్రభాతవార్త

జాతరలో భక్తుల రద్దీ పెరగడంతో దొంగలు చేతివాటం ప్రదర్శించారు. జన సమూహాలను ఎంచు కుని దోచుకున్నారు. మంగళవారం రొళ్ల మండలంలో జరిగిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మ రథోత్స వంలో గుర్తు తెలియని వ్యక్తులు 6మంది యొక్క జేబులను కత్తిరించి రూ.30వేలు నగదును దొంగలించినట్టు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. తిమ్మరాయప్ప, చెన్నె గౌడ్, బాలకృష్ణ, తదితర మొత్తం 6 మందికి కలిపి రూ.30వేలును గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించినట్లు బాధితులు పేర్కొన్నారు. జాతర సమయంలో ఏమాత్రం ఆదమరిచినా బంగారు ఆభరణాలు, డబ్బులు, చరవాణులను దొంగిలిస్తున్నారు. ఆలయ ఆ వరణంలో కనీసం సీసీ కెమెరాలు కూడా ఆలయ కమిటీ ఏర్పాటు చేయలేకపోవడంతో దొంగలించిన వారిని ఎలా గుర్తించాలో పోలీసులకు కూడా అంతుచిక్కని రహస్యంగా మారింది.

# తెదేపాలో చేరిన వైకాపా నాయకుడు



తెదేపా లో చేరుతున్న దృశ్యం

గుడిబండ మార్చి 3 ప్రభాతవార్త

మండలం పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన వైయస్సార్‌సీపీ పంచాయతీ కన్వీనర్ మహాలింగప్ప తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మడకశిర పట్టణంలోని బాలాజీ నగర్ టిడిపి కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గుండుమల తిప్పేస్వామి, తెదేపా రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు మహాలింగప్పకు పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుండమల తిప్పేస్వామి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాలింగప్ప చేరికతో కొంకల్లు గ్రామంలో పార్టీ మరింత బలపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లక్ష్మీనరసప్ప, సింగిల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, రామాంజనేయులు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి వర్కర్స్ పై పోలీసులు దాడులను, అక్రమ అరెస్టులకు నిరసన



నినాదాలు చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు

కనేకల్లు మార్చి 03 ప్రభాతవార్త

కనేకల్ పట్టణం నందు మంగళవారం బస్టాండ్ నందు అంగన్వాడి కార్యకర్తలు ధర్నా నిర్వహించారు, విజయవాడలో జరిగిన అంగన్వాడి వర్కర్స్‌పై పోలీసుల దాడులను అక్రమఅరెస్టులను ఖండించాలని అంగన్వాడి కార్యకర్తలు నిరసన తెలియజేశారు, ఈ సందర్భంగా మంగళవారం స్థానిక బస్టాండ్ ముందు రాస్తరోక చేపట్టడం జరిగింది. అనంతరం అంగన్వాడీ నెంబర్ లీడర్ పార్వతి మాట్లాడుతూ విజయవాడలో అక్రమంగా అరెస్టు అయిన అంగన్వాడి వర్కర్స్ ను వెంటనే విడుదల చేయాలని. మహిళలంటే రాష్ట్ర ప్రభుత్వానికి ఎంతో గౌరవం మహిళల మీద కన్నెత్తి చూస్తే వారి మీద వెంటనే చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో లోకేష్ చాలా చక్కగా చెప్పారు, కానీ ఇక్కడ మాత్రం అంగన్వాడి వర్కర్లను పోలీసు వారితో దాడులు చేపించి అక్రమంగా అరెస్టు చేయించడం చాలా దారుణమని అన్నారు. వెంటనే వారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తానన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున అంగన్వాడి వర్కర్స్ అందరు పాల్గొన్నారు.

# విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థ వస్తువులు..!

**ఎండ తీవ్రత తస్మాత్ జాగ్రత్త సుమా..!**

అమరాపురం మార్చి 3 ప్రభాతవార్త



ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థ వస్తువులు దృశ్యం

మండల కేంద్రమైన అమరాపురం ప్రధాన రహదారిలో ఉన్న టీటీడీ కళ్యాణమండపం వద్ద రోడ్డు ప్రక్కనే ఉన్న విద్యుత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద వ్యర్థ వస్తువులు కుప్పలుగా పడి ఉండడం ప్రమాదానికి నిలయం. ప్రస్తుతం ఎండ వేడిమి తీవ్రంగా ఉండడంతో పాటు చిన్నపాటి అగ్గి రవ్వ పడిన కూడా ప్రమాదం సంభవించే అవకాశాలు ఉన్నాయి. ముఖ్యంగా జనసంచారం అత్యధికంగా ఉండే ప్రాంతం కావడం ద్వారా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టిసారించి కంటికి కనబడని ప్రమాద శకటాలు విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు పరిసర ప్రాంతాల్లో ఇలాంటి వ్యర్థ వస్తువులు ఉండడం ద్వారా ప్రమాదం చోటు చేసుకునే అవకాశం ఉంది. తక్షణం గ్రామపంచాయతీ అధికారులు మరియు విద్యుత్ అధికారులు ఈ ప్రాంతంలో ఇలాంటి వస్తువులను వేయకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పార్వతిదేవి మంగళసూత్రాలకు విరాళం

ధర్మవరంటౌన్ , మార్చి 3 ప్రభాతవార్త

పట్టణంలోని సాయినగర్ లోని షిర్డీసాయిబాబా ఆలయ ఆవరణంలో వెలసిన శివాలయంలో అమ్మవారి మంగళసూత్రానికి దాతలు విరాళాన్ని అందజేశారు. పట్టణానికి చెందిన నాగేశ్వరరెడ్డి భార్య సౌభాగ్య పార్వతిదేవికి మంగళసూత్రానికి రూ.45వేలు విరాళాన్ని మంగళవారం ఆలయ కమిటి అధ్యక్షులు వీరనారాయణ, ఉపాధ్యక్షులు నారాయణరెడ్డి, కార్యదర్శి రామలింగయ్య, ఉపకార్యదర్శి జేసీ నాయుడు, కోశాధికారి సూర్యనారాయణ, బంధనాథంసూర్యప్రకాశ్ లకు అందజేశారు. అనంతరం దాతల పేరిత శివాలయంలో పూజలుచేయించారు.

# అంగన్వాడీల అక్రమ అరెస్టులకు, వామపక్షాలు ఖండన



నిరసన తెలుపుతున్న సిఐటియు ననాయకులు

పుట్టపర్తి రూరల్ మార్చి 03 ప్రభాతవార్త :

తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా విజయవాడలో చేపట్టిన ధర్నా శిబిరంలో అంగన్వాడీ కార్యకర్తలను, యూనియన్ నాయకులు , తెల్లవారుజామున ధర్నా చౌక్ లో అక్రమంగా అరెస్టు చేయడాన్ని 10 వామపక్ష పార్టీలు తీవ్రంగా ఖండిస్తున్నాయని, ఈ సందర్భంగా ఈ సత్యసాయి జిల్లా సిపిఎం జిల్లా కార్యదర్శి రామకృష్ణ తీవ్రంగా ఖండించారు. అరెస్ట్ చేసిన అంగన్వాడీలను, యూనియన్ నాయకులను తక్షణమే విడుదల చేయాలని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. నిద్రపోతున్న అంగన్వాడీ కార్యకర్తల పట్ల మగ పోలీసులు అమానుషంగా వ్యవహరించారు. పిన్నులతో గుచ్చారు. మహిళలపైన తాళ్ళువేసి, ముసుగు గుడ్డ కప్పి బలవంతంగా వ్యాన్లలో కుక్కారని. వారి బ్యాగులు, సెల్ఫోన్లు తీసుకోనీయలేదని, అంగన్వాడీ రాష్ట్ర నాయకులు బి.బేబిరాణి, కె.సుబ్బరావమ్మతో సహా ఆయా సంఘాలకు చెందిన సుమారు వెయ్యి మందిని అక్రమంగా అరెస్టు చేశారని, అరెస్టయిన వారిని సుమారు 100 కిలోమీటర్ల దూరంలో పల్నాడు, ఏలూరు, నూజివీడు జిల్లాలలోని నర్సారావుపేట, సత్తెనపల్లి, చాట్రాయి, బుట్టాయిగూడెం సుదూర ప్రాంతాలకు తీసుకెళ్లారని. ఉదయం 5గం ల నుండి 10 గం ల వరకూ కాలకృత్యాలు తీర్చుకోనీయకుండా, వ్యాన్ల నుండి దింపకుండా తిప్పారని మగ పోలీసులు దారుణంగా మహిళల పట్ల ఈ విధంగా వ్యవహరించడం అప్రజాస్వామికమని. ఇది నూటికి నూరుపాళ్లు మానవహక్కుల ఉల్లంఘనేనని గత ప్రభుత్వ హయాంలో అంగన్వాడీలు ఆందోళన చేసిన సందర్భంగా ఆనాటి ప్రభుత్వం సమస్యల పరిష్కారానికి ఒప్పందం చేసుకుందని. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అంగన్వాడీల ఉద్యమానికి మద్దతు ప్రకటించి, జీతాలు పెంచి న్యాయం చేస్తామని టిడిపి వాగ్దానం చేసిందని కానీ అధికారంలోకి వచ్చిన /చంద్రబాబు ప్రభుత్వం మాట తప్పి సమస్యలు పరిష్కరించకపోగా ఇప్పుడు వారిపైనే నిర్బంధానికి దిగడం దారుణమని వామపక్ష పార్టీలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. ప్రభుత్వం ప్రతిష్టకు పోకుండా అంగన్వాడీ యూనియన్ నాయకులతో వెంటనే చర్చించి వారి న్యాయమైన వేతనాల పెంపుదల తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన తెలిపారు.

# కాయ ధాన్యాలు పంటలతో రైతులకు అధిక లాభాలు

కళ్యాణదుర్గం టౌన్, మార్చి 3, ప్రభాతవార్త



ధాన్యాల గింజలను చూపిస్తున్న రైతు

కళ్యాణదుర్గం మండలం గరుడాపురంలోని హరిజన రామచంద్ర వ్యవసాయ పొలంలో కందులు, సజ్జలు, అలసందులు వంటి విత్తనాలను విత్తినట్లు రైతు మంగళవారం తెలిపారు. చెఫ్ టెక్నాలజీ ఇవోవేషన్ కార్యాలయం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ లక్ష్మణ్ ఆదేశాలతో సీనియర్ ప్రోగ్రాం అధికారి నవీన్ నేతృత్వంలో రైతు పొలంలో ధ్యాన గింజ విత్తనాలను సాగు చేశారు. సందర్భంగా రైతు మాట్లాడుతూ ఋతుపవనాలు రాకముందే ఎండాకాలం చివరలో పొడి నెలలో విత్తనాలను చల్లుకోవచ్చా అన్నారు. దీంతో కాయ దాన్యాలు, అలసందులు అంటే తేలికపాటి పంటలను సాగు చేయడం వలన ఇవి వర్షం పడగానే మొలకెత్తుతాయని తెలియజేశారు. తక్కువ పెట్టుబడి, ఎక్కువ రాబడి రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకపోవడం వలన ఖర్చులు తగ్గుతాయని సూచించారు. ఈ పంటలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉండడంతో అధిక లాభాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు శివశంకర్, ఐ సి ఆర్ పి లు, రామాంజనేయులు ,అరుణమ్మ అంజినమ్మ ,వన్నురక్క, తదితరులు పాల్గొన్నారు.

# 25 లక్షల సభ్యత్వాలే జనసేనపార్టీ ముఖ్య లక్ష్యం


- రాబోవు ప్రతి ఎన్నికల్లో జనసేన బరిలో ఉంటుంది
- 11 సీట్లు ఉన్న వైసీపీ కి భవిష్యత్తులో అవి రావు
- ప్రతి కార్యకర్తకు జనసేన అండగా ఉంటుంది
- షేక్ రియాజ్, చిలకం మధుసూదన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జనసేన నాయకులు

పెనుకొండ మర్చి,3 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి బాటలో సాగుతోంది అని జనసేన నాయకులు షేక్ రియాజ్ , చిలకం మధుసూదన్ రెడ్డి లు తెలిపారు. పెనుకొండలోని ఎంక్యూఏ గ్లోబల్‌ట్రస్ట్ కార్యాల్నయలో మంగళవారం జనసేన సభ్యత్వాలా పై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హిందూపురం పార్లమెంట్ జనసేన ఇంచార్జ్, ఒంగోలు అర్బన్ డవలప్మెంట్ చైర్మన్ షేక్ రియాజ్, రాష్ట్ర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి హాజరయ్యారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాపంగా జనసేన పార్టీ సభ్యత్వం కార్యక్రమం సెరవేగంగా జరుగుతోంది అనీ, సభ్యత్వం చేసుకున్న ప్రతి జనసేన కార్యకర్తలకు పార్టీఅండగాఉంటుందని, వారికీ ఏదైనాప్రమాదం జరిగితే సభ్యత్వం ద్వారా ఆదుకోవడం జరుగుతుంది అన్నారు. సభ్యత్వనికి 400 తీసుకుని సభ్యత్వం ఇస్తునామని పెనుకొండలో ఇప్పటివరకు1356 జనసేన సభ్యత్వలు ఉన్నాయని, త్వరలో రానున్న స్థానిక ఎన్నికలకు, ఇతర ఎన్నికలలో జనసేన బరిలోఉంటుందని, రెట్టింపు ఉత్సాహంతో సభ్యత్వాలు చేయాలనీ, రాష్ట్ర వ్యాప్తంగా 25 లక్షల సభ్యత్వాలు చేయడమే జనసేన లక్ష్యం అన్నారు, పార్టీకోసం పని చేసే ప్రతి కార్యకర్తకు జనసేన అండగా ఉంటుంది అన్నారు, కూటమి ప్రభుత్వంచేస్తున్న అభివృద్ధిచూసి వైసీపీకి భయం మొదలైంది అనీ, అది ఓర్చుకోలేక జనసేన నాయకుడు పవన్కళ్యాణ్, కూటమి ప్రభుత్వం పై లేని పోనీ నిందలు వేస్తున్నారు అన్నారని, వచ్చే 2029 లో వైసీపీ కి ఉన్న11 ఉండవని, తెదేపా, బీజేపీ, జనసేన లా కూటమి ప్రభుత్వం మరో 15 ఏళ్ళు అధికారంలోనే ఉంటుంది అన్నారు, జనసేన పార్టీ బలోపేతం చేయడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పని చేయాలనీ పిలుపు ఇచ్చారు. జనసేన నాయకులు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి కార్పొరేషన్ డైరెక్టర్ నాగేంద్ర, రాష్ట్ర చేనేత విభాగ నాయకుడు ఎర్రిస్వామి, పెనుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ కుమార్, ఐదు మండలాల కన్వీనర్లు జనసేన జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న జనసైనికులు

